ప్రచురణార్హమైన

**భారతదేశపు సర్వోన్నత న్యాయస్థానము**
**సివిల్ అప్పీలేట్ అధికార పరిధి**
**సివిల్ అప్పీలు నెంబర్ – 7461/2009**

**సర్వేపల్లి రామయ్య (మృతుడు)**
**వారసులు మరియు ఇతరులు – అప్పీలుదారులు**

**మరియు**

**జిల్లా కలెక్టర్, చిత్తూర్,**
**మరియు ఇతరులు – ప్రతి వాదులు**

**తీర్పు**

**ఆర్. భానుమతి, న్యాయమూర్తి**

1. తేది.22-02-2006నాడు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిట్పిటిషన్ నెం. 1495/2004లో , అప్పీలుదారులకు జిల్లా కలెక్టరు రైత్వారీ పట్టా జారీ చేయుటకు తిరస్కరిస్తూ ఇచ్చిన ఏక సభ్య ధర్మాసనము ఉత్తర్వులనుస్థిరపరుస్తూ ,ఇచ్చిన తీర్పు విషయములో కలుగ చేసుకొనలేమని ,ద్విసభ్య ధర్మాసనము ఇచ్చిన తీర్పుపై ప్రస్తుత అప్పీలు వెలువడినది.

2. వారి పూర్వీకులు ,31-12-1940లో, శ్రీ హాతీరాంజి మఠం నుండి టి.డి.నెం. 464 గల 6.00 ఎకరాల విస్తీర్ణం గల మెట్ట భూమికి శాశ్వత పట్టాను పొందియున్నారని , మరియు అప్పటి నుండి వారి ఆధీనంలోనే ఉన్నదని , అప్పీలుదారుల కేసు , సర్వే నెం. 234 నందలి ఇనాము నెం.464లో గల 6.00 ఎకరాల విస్తీర్ణం గల భూమికి 29-09-1980 తారీఖు గల రైత్వారి పట్టాను పొందినామని అప్పీలుదారుల కేసు , అదేవిధంగాఅప్పీలుదారులు 14-12-1980లో ఇనాము నెం. 464, సర్వే నెం. 234 సంబంధించి 5.00 ఎకరాల విస్తీర్ణం గల వేరొక పట్టానుపొ ందియున్నారు. అప్పీలుదారులు శ్రీ సర్వేపల్లి రామయ్య , 29-09-1980 నాటి డిప్యూటీ తాహశీల్దారు ఉత్తర్వులు ద్వారా పొందిన పట్టాను , రెవెన్యూలో ఎంట్రీలు వేసి , ఆచరణలోకి పెట్టుటకు తిరుపతి , రూరల్ , తాహశీల్దారుకు ఉత్తర్వులు కోరుతు రిట్ నెం. 2759/1990 , హైకోర్టులో వేసినారు. ఇట్టి రిట్

పిటిషన్ ను హైకోర్టు , 19-03-1990నాటి ఆర్డరులో , అధికారులను , సంబంధిత రికార్డుల వలన సంతృప్తులైన, యెడల , అట్టి పట్టా అసలైనదా కాదా పరిశీలించి , అసలైనదైతే దానిని ఆచరణలో పెట్టాలని,ఉత్తర్వులు ఇవ్వబడినవి.

3.20-06-1990 తేది గల సూచి. ఆర్. ఓ.సి.సి. 213/89 ద్వారా , తిరుపతి , రూరల్ , మండల రెవెన్యూ ఆఫీసరు, అప్పీలుదారుడు సర్వేపల్లి రామయ్యకు రైత్వారి పట్టా జారీ చేస్తూ ఇచ్చిన ఆదేశమును అమలు చేయు విషయంలో వివరణ కోరుతూ జిల్లా కలెక్టరును అడిగినారు. జిల్లా ఆ ఉత్తర్వు అమలుకు కలెక్టరు అనుమతి ఇవ్వలేదు. పైగా , 14-03-1991 నాటి ఆంధ్రజ్యోతి , తెలుగు దినపత్రికలో ఆర్.ఒ.సి.బి9.00701/1980, 12-03-1991 తేదీ గల ప్రకటన ద్వారా , చిత్తూరు జిల్లా , చంద్రగిరిలో, శ్రీ షేక్ కాసుమయ్య గారు, ఇనాము డిప్యూటీ తహశీల్దారుగా, 1980వ సం.లో జారీ చేసిన రైత్వారి పట్టాలు, మరియు తదుపరి విక్రయ పత్రాలు చెల్లనేరవని ప్రకటించినారు.

4.రైత్వారి పట్టా జారీ చేయుటకు , జిల్లా కలెక్టరు అనుమతి ఇవ్వనందున ,అప్పీలు దారుడు రిట్ పిటిషన్ నెం. 29664 &29665/1995 వేసినారు , అందులో గత రిట్ నెం . 2759/1990లో విన్నవించిన అంశములనే తిరిగి చెప్పడముజరిగినది. అట్టి రిట్ పిటిషన్లు పరిష్కరించిఅప్పీలుదారునికి అవకాశం ఇస్తూ ,విచారణ జరిపి సరియైనఉత్తర్వులు జారీచేయవాల్సిందిగాతేది.28-11-2001 నాడు రిట్ పిటిషన్లలో జిల్లా కలెక్టరుకుఆదేశాలిచ్చిరి.అప్పీలుదారునికి అవకాశం ఇచ్చి , విచారణ నిర్వహించిజిల్లా కలెక్టరు జనవరి 2003లో ఆర్డరు ఇస్తూ , 03-09-1984లో ఇచ్చిన ప్రకటన ప్రకారం, సెక్షన్ 2 -ఎ ప్రకారం ఇట్టి భూమి 'పెద్ద చెరువు ట్యాంక్ 'గా వర్గీకరణ చేయబడుట వలన , అప్పీలుదారుడు పట్టా జారీ కొరకు చేసిన దరఖాస్తు తిరస్కరించబడినదనియు మరియు సర్వేపల్లి రామయ్యకుడిప్యూటీ తహశీల్దారు ఇచ్చిన పట్టాలు కల్పితమైనవని,ఉత్తర్వులు ఇవ్వడమైనది.

5.జిల్లా కలెక్టరు ఆదేశాలను సవాలు చేస్తూ , అప్పీలుదారులు వేసిన రిట్ నెం. 5807/2003ను ,ఏక సభ్య ధర్మాసనము కొట్టి వేస్తూ , జిల్లా కలెక్టరు , పట్టా స్వభావం గురించి , రికార్డు చేసిన విషయములు ఖచ్చితమైన ఆధారాలుగా గుర్తించి అవినకిలీ పట్టాలని నిర్ధారించినది. సింగిల్ జడ్జి , దీనికి కొనసాగింపుగా, ఇనాము రద్దు ఏక్టులోని, సెక్షన్ 2-ఎ ప్రకారము ట్యాంక్ బెడ్ భూములు ప్రభుత్వానికి చెందుననియు,అట్టివి పరాధీనము గాని , స్వాధీనముగా గాని చేయరాదని వెల్లడించినారు. అప్పీలులో డివిజను బెంచి,గౌరవ సింగిల్ జడ్జి ఆర్డరును నిర్ధారించుచూ ,'పెద్దచెరువు ట్యాంక్'గా వర్గీకరించబడిన భూములు, సెక్షన్ 2-ఎ , ఇనాము రద్దు ఏక్టు ప్రకారము అందున్న నిషేధము దృష్ట్యా , వాటిని బదలాయించుట కూడదని నిర్ధారించిరి.కొనసాగింపుగా,డివిజన్ బెంచి, ఇనాము రద్దు ఏక్టుప్రకారము 03-09-1984లో ఇచ్చిన ప్రకటనను అప్పీలుదారుడు సవాలు చేయలేదు , కలెక్టరు , ఇచ్చిన ఆర్డరులో, 03-09-1984 గెజిట్ ప్రకటనలో పేజ్ నెం.20లో నమోదైన ఎంట్రీ గూర్చి ప్రత్యేక

సూచన చేస్తూ , ఆ సర్వే నెం.234లోని భూములు పెద్ద చెరువు ట్యాంకుకు , సంబంధించినవని చెప్పినప్పటికీ, అటువంటి గెజిట్ ప్రకటనను సవాలు చేయలేదు కనుక , కలెక్టరు ఆర్డరును రద్దు చేయమని కోరలేదు.

6.అప్పీలుదారుని సీనియర్ న్యాయవాది శ్రీ ఎస్. గురుకృష్ణ, తన వాదనని వినిపిస్తూ, 29-09-1980 మరియు 04-12-1980 నాటి ఆర్డరులలో , అప్పీలుదారునికి రైత్వారి పట్టా మంజూరు చేయమని ఇచ్చిన ఉత్తర్వులను , ఏక్టు , సెక్షన్ 3(4) ప్రకారము చట్టరీత్యా , ప్రభుత్వం గాని , ఏ ఇతరులు గాని సవాలు చేయలేదు కనుక , అట్టి ఉత్తర్వులు తుది తీర్పులేనని వాదించినారు , మరియు రైత్వారి పట్టాకు ఉత్తర్వులు ఇస్తూ , ఇనాము తహశీల్దారు ఇచ్చిన ఆర్డరు విషయంలో , ప్రతివాదులు విరుద్ధమైన వైఖరి అవలంబించారు. హైకోర్టు ఆర్డరు రీత్యా , దర్యాప్తు కొనసాగించుటలో , కేసుకు సంబంధించిన రికార్డులను పరిశీలించలేదని , అట్టి జిల్లా కలెక్టర్ ఆర్డరును రద్దు చేయకుండా , హైకోర్టు పొరపాటు చేసిందని, వాదించారు.

7. ప్రభుత్వ వకీలు తమ వాదన వినిపిస్తూ , 03-09-1984 నాటి, చిత్తూరు జిల్లా గెజిట్ నందు సర్వే నెం. 234లో ఉన్న మొత్తము 113.67 ½ ఎకరాల భూమిని 'పెద్దచెరువు ట్యాంక్ ' పోరంబోకుగావర్గీకరణ చేయుట జరిగినదనియు , మరియు అట్టి గెజిట్ ప్రకటనకు ముందు ఉన్న ఎటువంటి భూమికి గాను ఎవరి దగ్గర ఎటువంటి పట్టాలు ఉన్నప్పటికీ అవి లేనట్టేనని మరియు చెల్లనేరవని, చెప్పినారు. ఆధారాలను పరిగణిస్తూ, జిల్లా కలెక్టర్, అట్టి భూమి ట్యాంక్, పోరంబోకుగా' వర్గీకరణ చేయబడినదన్న , వారి ఆర్డరు సరియైనదేననియు , అప్పీలుదారుడు ఆ భూమిపై హక్కు కోరరాదనియు, పైగా వారు 03-09-1984 నాటి గెజిట్ ప్రకటనను , సవాలు చేయలేదనియు పేర్కొనిరి.

8. చిత్తూరు జిల్లా , తిరుపతి రూరల్ మండలానికి చెందిన తిరుచానూరు గ్రామం మైనర్ ఇనాము గ్రామం అయినందున , ఇది ఆంధ్రప్రదేశ్ ఇనాము (అబోలిషన్ రద్దు మరియు ద్వారారైత్వారి & కన్వర్షన్ ఇన్ టు రైత్వారి ) ఏక్టు ,1956 ( ఇనాము అబోలిషన్ ఏక్టు) లోబడి ఉంటుంది. ఇట్టి గ్రామంలోని సర్వే నెం. 234లో గల మొత్తం భూమి 113.67 ½ ఎకరములు 'పెద్ద చెరువు ట్యాంక్ ' గా వర్గీకరించబడినది. అన్ని సామాజిక ప్రభుత్వ పోరంబోకు భూములు ఇనాము అబోలిషన్ చట్టం, సెక్షన్ 2-ఎ క్రిందకు వస్తాయి. ఈ భూములు, చట్టానికి లోబడి, ఎట్టి వ్యక్తులకు గాని రైత్వారిపట్టాలు ఇచ్చుటకు లభ్యముగా లేవు. ఇది ఇనాము గ్రామం అయినందున , కలెక్టర్ ఆఫీసు నందలి అప్పటి ఇనాము డిప్యూటీ తహశీల్దారు , చిత్తూరు , మొత్తం 113.67 ½ ఎకరాల భూమిని ఇనాము రద్దు చట్టం సెక్షన్ 3-ఎ క్రింద , పేజి 20లో , 03-09-1984 నాటి జిల్లా గెజిట్లో 'ట్యాంక్'

పోరంబోకు'గా ప్రకటించుట జరిగినది. ఇనాము తహశీల్దారు సదుద్దేశంతోనే, పైన చెప్పిన విషయం గుర్తించక, పొరపాటున , సర్వే నెం . 234లోని 54.00 ఎకరాల భూమిని , చిత్తూరు జిల్లా గెజిట్ , 03-09-1984 నాడు19వ, పేజిలో 'ఇనాము మెట్టగా చెప్పుట జరిగింది, కానీ అది చెల్లదు.

9. ఇంతకు ముందు గుర్తించినట్లుగా , 29-09-1980 మరియు 14-12-1980 నాటి ఉత్తర్వులు ఆధారంగా , రైత్వారీ పట్టా జారీ గురించి , అప్పీలు దారుడు కోరుచున్నాడు. 20-06-1990లో, ఆర్.ఒ.సి.నెం.213/89 గల ఉత్తర్వు ద్వారా , మండల రెవెన్యూ ఆఫీసరు వివరణ కోరగా , జిల్లా కలెక్టరు , 14-03-1991లో ఆర్.ఒ.సి.నెం.బి.900701/1990 ద్వారా , 12-03-1991 ఆంధ్రజ్యోతి దిన పత్రిక ప్రకటన ద్వారా , చిత్తూరు జిల్లా , చంద్రగిరి, ఇనాము డిప్యూటీ తశీల్దారుగా శ్రీ షేక్ కాసుమయ్యగారు ఉండగా జారీ చేసిన రైత్వారీ పట్టాలు చెల్లవనియు , క్రయ దస్తావేజులు కూడా చెల్లవనియు, ప్రకటించినారు. అప్పటి జిల్లా కలెక్టర్ చిత్తూరు , 28-07-1994 నాటి ఆర్.ఒ.సి.ఇ2/701/1990, 23-08-1994 ఆంధ్రజ్యోతి తెలుగు దినప్రతిక ప్రకటన ద్వారా అప్పటి ఇనాము డిప్యూటీ తశీల్దారుగా శ్రీ షేక్ కాసుమయ్య అక్రమ పట్టాలు జారీ చేసినారనియు అవి మోసపూరితమైనవి, చెల్లవని , ప్రకటించినారు. 23-08-1984 నాటిపత్రికాప్రకటనలో , 29-09-1980 నాటి ఐ.ఇ.నెం.303/77తో పట్టాలు ఇవ్వబడినట్లుగా చెప్పబడిన ఈ కేసులో పై అప్పీలుదారులు ఆధార పడుతున్నారు గాని ,అట్టి దానిని అప్పీలు దారుడు సర్వేపల్లి రామయ్య పేరుతో 23-08-1984 నాటి పేపరు ప్రకటనలో సీరియల్ నెం.1 (ఒకటి ) గా చూపబడినది.

10. ఇక్కడ గుర్తించవల్సిన విషయం ఏమనగా ఏ డాక్యుమెంట్ ఆధారంగాభూమి మీద హక్కు కోరుచున్నాడో, అట్టిది 31-12-1940లో శ్రీ హాతి రాంజీ , మఠం , తిరుపతి వారు ఇచ్చినట్లు చెప్పబడుతున్న ఉత్తర్వు. ప్రతివాదుల వాదన ప్రకారం శ్రీ హాతీ రాంజీ ,మఠం వారికిఅటువంటి భూమిపై ఉత్తర్వు గాని , శాశ్వత పట్టాను గాని ఇచ్చే హక్కు లేనే లేదు.చాలా కేసులలో , గమనించినది ఏమంటే, హాతీ రాంజీ, మఠం వారు, అట్టి తాకీదు గాని, శాశ్వత పట్టాలు గాని ఎన్నడూ ఇవ్వలేదు. అవి పుట్టించబడినవని లేదా కల్పితములు మరియు అప్పీలు దారులు ఆధారపడుతున్న శాశ్వత పట్టా చెల్లదు, దానిపై ఆధారపడుటకు తగిన పత్రముకాదు.

11. డాక్యుమెంట్లు పరిశీలించిన మీదట , డిప్యూటీ తశీల్దారు రిపోర్టును బట్టి , అప్పీలుదారుడు సర్వే నెం. 234లోని భూమిపై కల్పిత పత్రాలు ఆధారంగా , భూమిపై హక్కు కోరుచున్నట్లుగా అవి ఇనాము డిప్యూటీ తశీల్దారు, చంద్రగిరి, అధికార రికార్డులో, లేవని జిల్లా కలెక్టర్ నిర్ధారించినారు. 03-09-1984 నాటి అధికారిక జిల్లా గెజిట్నెం.9 , ప్రకటించినట్లుగా, తిరుచానూరు గ్రామంలోని సర్వే.

నెం. 234లోని 113.67 ½ ఎకరాల మొత్తం భూమిని, ఇనాము అబోలిషన్ ఏక్టు, సెక్షన్ 2-ఎ రీత్యా, "పెద్దచెరువు ట్యాంకు" గా వర్గీకరించబడినదని జిల్లా కలెక్టర్ సరిగానే చెప్పుట జరిగింది. జిల్లా కలెక్టర్ సరియైనట్లుగా చెప్పినట్లుగా , సర్వే నెం.234లో గల మొత్తం విస్తీర్ణం భూమిని 'ట్యాంకు' భూమిగా వర్గీకరణ జరిగిన సందర్భంలో ఇనాము రద్దు చట్టం రీత్యా రైత్వారి పట్టా మంజూరుకు ఎట్టి భూమి లభ్యతలో లేదు మరియు రైత్వారి వారి పట్టా ఇచ్చే ప్రశ్నే లేదు. అట్టి భూమి పెద్ద చెరువు ట్యాంకుగా వర్గీకరించబడుట వలన అది ప్రభుత్వానికి చెందుతుందని, సింగిల్ జడ్జి మరియు డివిజన్ బెంచి , తమ న్యాయమైన తీర్పు ద్వారా, ఇనాము రద్దు ఏక్టు సెక్షన్ 2-ఎ క్రింద, నిషేదం వలన, రైత్వారి పట్టాలు జారీ చేసే ప్రశ్నే తలెత్తదు. అని చెప్పటం జరిగింది. భూమి వర్గీకరణకు స్వభావమునకు సంబంధించినంత వరకు, రిట్ అప్పీల్ నెం. 941/88 మరియు 1070/88లలో హైకోర్టు యొక్క తేది. 13-04-1992 నాటి ఉత్తర్వు వలన ఆవిధంగా ముగింపు సాధించిన దృష్ట్యా, సర్వే నెం.234 నందలి మొత్తము విస్తీర్ణమును చెరువుగా, ప్రకటిస్తూ ఐ.డి.టి., సూచి నెం. 1/83 తేది. 11-05-1993నాటి ఈ మధ్య కాలంలో, ఉప తహశీల్దారు జారీ చేసినట్లుగాజిల్లా కలెక్టరు కూడా గుర్తించినారు.

12. అప్పీలుదారుల తరపున, 03-09-1984 నాటి గెజిట్ ప్రకటనలో పేజ్ నెం.9లో , ఫారం-II సబ్ సెక్షన్ (3) , ఇనాము రద్దు చట్టం రీత్యా సర్వేనెం.234 నందలి , 54.00 ఎకరాల భూమి 'మెట్ట' గా వర్గీకరించిన విషయంపై , ఎక్కువగా ఆధార పడటం జరిగింది. చట్టంలోని నిబంధనల ప్రకారం, ఇనాముడిప్యూటీ తహశీల్దారు, ఇనాము భూములను మాత్రం ఫారం I నోటీసు ఇచ్చి, ఫారం II ద్వారా, అట్టి భూములు ఒక సంస్థ అధీనంలో ఉన్నది లేనిది నిర్ణయించాలి. ప్రతివాది – ప్రభుత్వం ప్రకారం, ఇనాము డిప్యూటీ తహశీల్దారు ,ఆంధ్రప్రదేశ్, ఇనాము ( రద్దు మరియు రైత్వారీగా మార్పు) చట్టం 1956లో విధించిన పద్ధతిని అనుసరించలేదు. సరాసరి , జిల్లా గెజిట్ 19వ పేజీలో , సర్వే నెం. 234లోని 54.00 ఎకరాల భూమిని 'ఇనాము మెట్టగా ' ప్రకటించుట చట్ట వ్యతిరేకము , మరియు అది చెల్లదు. "ఇనాము మెట్ట , మొదలగు వాటిని ఎవరు హక్కుగా అడగలేరు ఎందుక ంటే అవి ప్రభుత్వ భూములు ఎవరికి ,ఎలాంటి హక్కు వుండదు. ప్రతివాది పేర్కొన్న ప్రకారము సర్వే నెం. 234లోని మొత్తము113.67½ విస్తీర్ణమును "పెద్ద చెరువు పోరంబోకు" గా వర్గీకరించబడినపుడు రాజ పత్రము నందలి పేజీ నెం. 19 నందు 54.00 ఎకరాలను "ఇనాము మెట్ట" గా ప్రకటించుట చట్ట విరుద్ధము మరియు చెల్లనది కేవలము చిత్తూరు జిల్లా రాజ పత్రములో ఇవ్వబడిన ప్రకటన ,సమాజ భూముల మీద, ఎవరికి ఎటువంటి హక్కు ఇవ్వజాలదు. "ఇనాము మెట్ట" గా అటువంటి చెల్లని ప్రకటన ఆధారముగా, ప్రభుత్వమునకు సామాజిక పోర ంబోకు భూములపై ఎవ్వరూ హక్కు కోర జాలరు. ఎందుకంటే, అవి ప్రభుత్వ భూములు.

13. జిల్లా కలెక్టర్ , 03-09-1984 నాటి గెజిట్ ప్రకటనను సూచిస్తూ , అట్టి ప్రకటన ప్రకారం సర్వే నెం. 234లోని 113.67 ½ ఎకరాల భూమి 'పెద్ద చెరువు ట్యాంక్ 'గా ప్రకటించుట వలన , ఏ

మాత్రము విస్తీర్ణతల భూమి రైత్వారీ పట్టా ఇచ్చుటకు అందుబాటులో లేదు. హైకోర్టు గుర్తించినట్లుగా , 03-09-1984 గెజిట్ ప్రకటనను , జిల్లా కలెక్టర్ తన ఆర్డరులో పేర్కొన్నప్పటికి , అప్పీలుదారుడు చెప్పబడిన గెజిట్ ప్రకటనను సవాలు చేయలేదు. డివిజన్ బెంచి ,22-02-2006 నాటి తీర్పులో సర్వే నెం. 234లోని భూమిని 'పెద్దచెరువు ట్యాంక్ పోరంబోకు ' గా గెజిట్ప్రకటనలో పేజీ నెం.20 లో ఉన్న అతి ముఖ్యమైన అంశాన్ని దాచి పెట్టిన వైనంపై , అప్పీలుదారుని ప్రవర్తనపై విస్తారంగా ప్రస్తావించినారు. సాక్ష్యాదారాల ఆధారంగా , హైకోర్టు , జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల రద్దుకు తిరస్కరిస్తూ , ఇచ్చిన ఉత్తర్వులు సక్రమమైనదే మరియు సవాలు చేయబడిన తీర్పులో ఎటువంటి లోపములు మా దృష్టిలో లేనందున, దీనిలోఎటువంటి జోక్యము అవసరం లేదు.

14. ఫలితంగా అప్పీలు కొట్టి వేయబడినది.

న్యాయమూర్తి

(ఆర్. భానుమతి)

న్యూఢిల్లీ,
14-03-2019

గమనిక : స్థానిక భాషలో అనువదించబడిన తీర్పు , అతడు/ఆమె యొక్క స్థానిక భాషలో అర్థం చేసుకోవడానికి మాత్రమే పరిమితము . ఇది ఏ ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించరాదు. అనువదించిన స్థానిక భాష తీర్పు మూలమునకు ఆంగ్లమున గల తీర్పు ప్రామాణికమైనది.